## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**సనత్‌నగర్:** సైబర్ సిటీ, జనప్రియా సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా ఉండదని గ్రీన్‌ల్యాండ్స్ సీబీడీ చరణ్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు భరత్ నగర్ కాలనీ, మహేశ్వరినగర్ కాలనీ, శక్తినగర్, ఎస్ఐజీ, ఈడబ్ల్యుఎస్, ఎంఐజీ, హెచ్ఐజీ క్వార్టర్స్, ఎస్పీనగర్ ప్రాంతాల్లో విద్యుత్ కోత ఉంటుందని పేర్కొన్నారు.

**రసూల్‌పురా:** విద్యుత్ సంబంధ మరమ్మతు పనుల కారణంగా భూపతినగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో గురురవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శక్తిగణేష్ నగర్, భూపతినగర్, అల్వాల్ హిల్స్ విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అదేవిధంగా సాయిరెడ్డినగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని సాయిరెడ్డి నగర్, సాయి కాలనీ, చేతన్ హౌసింగ్ సొసైటి కాలనీ, కావేరి ఎన్‌క్లేవ్, స్నేహా కాలని ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 నుంచి రెండు గంటల వరకు, హెచ్ఎంటీ ఆఫీసర్స్ కాలనీ 11 కేవీ ఫీడర్ పరిధిలోని పంచశీల్ ఎన్‌క్లేవ్, హెచ్ఎంటీ కాలనీల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

## నటుడు శివాజీ రాజాకు పలువురి జన్మదిన శుభాకాంక్షలు



**లాలాపేట:** మాణికేశ్వర్‌నగర్‌కు చెందిన సెవెన్ టెంపుల్ చైర్మెన్ గండికోట విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు బుధవారం సినీ నటుడు, మా అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు శివాజీ రాజా జన్మదినాన్ని పురస్కరించుకుని గజమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఓర్సు శేఖర్, నాగరాజు, శివ శంకర్, వినోద్, బబ్లూ, శ్రీను, గుణ, శ్రీకాంత్, గిరి, ప్రకాష్, శోభన్, కళ్యాణ్ తదితరులున్నారు.

## నిజాం కాలేజీలో యూజీసీ న్యాక్ బృందం పర్యటన

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఓయూ అనుబంధ నిజాం కాలేజీని యూజీసీ న్యాక్ అధికారుల బృందం ఈ నెల 24, 25 తేదీలలో పర్యటించినట్లు అధికార వర్గాలు బుధవారం తెలిపారు. న్యాక్ గుర్తింపు కోసం కాలేజీ పనితీరు, నాణ్యత ప్రమాణాలను అంచనా వేసి గుర్తింపు ఇచ్చేందుకు అధికారుల బృందం పర్యటించిందని పేర్కొన్నారు. ప్లేస్‌మెంట్ సెల్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, ఈటీసీ, పరీక్షల విభాగం, విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, క్రీడా విభాగంతో పాటు ఆర్ట్స్, సోషల్ సైన్స్, కామర్స్, సైన్స్, మేనేజ్‌మెంట్ కోర్సుల విభాగలను సందర్శించి అధ్యాపకులతో మాట్లాడినట్లు ప్రిన్సిపల్ ప్రొ.ఏవీ రాజశేఖర్ తెలిపారు.

## సాయిబాబాకు అభిషేకం



**బంజారాహిల్స్:** మాఘ మాస మహోత్సవాల్లో భాగంగా బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని విశ్వసాయి మందిరంలో కొలువైన శ్రీ సాయి బాబాకు బుధవారం భస్మంతో అభిషేక జరిగింది. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో విచ్చేశారు

## వైభవంగా తిరువీధి ఉత్సవాలు

**వెంగళరావునగర్ :** వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్‌కాలనీలో ఉన్న శ్రీఅభయాంజనేయస్వామి దేవస్థానంలో మాఘమాస హనుమాన్ వైభవ ఉత్సవాల ముగింపు సందర్భంగా తిరువీధి ఉత్సవాలు వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. నాలుగురోజుల పాటు జరిగిన ఈ వేడుకలను ఆలయ ధర్మకర్తలు తోటకూర నరసింహారావు, టి.వెంకటరమణలు పర్యవేక్షిస్తూ భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు చేశారు.

## మొబైల్ ఫోన్ చోరీ

**వెంగళరావునగర్ :** నిద్రిస్తున్న యువకుడి మొబైల్ ఫోన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. మధురానగర్ పోలీసులు తెలిపిన మేరకు.. గుంటూరు ప్రాంతానికి చెందిన ఎం.ప్రవీణ్ స్థానిక ఎల్లారెడ్డిగూడలో గత కొంత కాలంగా ఉంటూ సోషల్ మీడియా ఎనలిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గత నెల 28వ తేదీ నాడు విధులు ముగించుకుని రాత్రి రూంకు వచ్చి నిద్రపోయాడు. ఉదయం లేచి చూడగా తన ఫోన్ కనిపించలేదు. సొంత పనుల నిమిత్తం స్వగ్రామానికి వెళ్లిన ప్రవీణ్ బుధవారం మధురానగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


నీలంబాలయ్యదొడ్డి శివాలయంలో..


శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు..


బేగంపేట ప్రకాష్‌నగర్ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ..


మహంకాళి దేవాలయంలో శివపార్వతుల కల్యాణం

# హరహర మహాదేవ..

### శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు.. | భక్తిశ్రద్ధలతో శివరాత్రి పూజలు..


జీటీఎస్ కాలనీల ఆలయంలో పూజలు చేస్తున్న బిసి కమిషన్ చైర్మన్, భక్తులు


హమాల్‌బస్తీ శివాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రత్యేక పూజలు


నాగలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ట్రస్టీ నాగులూరి సాయిబాబా


అంబర్ నగర్‌లోని శ్రీ ఆంజనేయ వీర ప్రసాద లింగేశ్వర మార్కండేయ దేవాలయంలో..


సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో..


పహాడీ హనుమాన్ దేవాలయంలో..

**సనత్‌నగర్:** హరిహర మహాదేవ...శంభో శంకర... శివనామస్మరణతో శైవక్షేత్రాలు మార్మోగాయి. బుధవారం వేకువజామున 4.30 గంటల నుంచే ముక్కంటి ఆలయాలు భక్తులతో కోలాహలంగా మారాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మంజునాథుడి దేవాలయ పరిసరాలు భక్తుల ఓం నమశ్శివాయ జపంతో భక్తిపారవశ్యంలో మునిగితేలాయి. వేలాదిగా తరలివచ్చిన భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు ముందుస్తుగానే ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. గంటల పాటు క్యూలో నిలబడి భక్తులు దైవ దర్శనం చేసుకున్నారు. శివరాత్రి సందర్భంగా ఆలయాల్లో అర్ధరాత్రి వరకు ప్రత్యేక పూజలు కొనసాగాయి. పలుచోట్ల జాగరణ చేసే భక్తుల కోసం గీతాలాపన, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చాలామంది భక్తులు రోజంతా ఉపవాస దీక్షలు చేపట్టి శివస్తుతిలో నిమగ్నమయ్యారు సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానంలో మహాశివరాత్రి మహోత్సవాలు కన్నులపండువగా జరిగాయి. తెల్లవారుజాము 4 గంటల నుంచే భక్తులు ఆలయం ముందు బారులుదీరారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. సాయంత్రం శివపార్వతుల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. రాత్రి సుజనరంజని వారిచే భక్తి సంగీత కార్యక్రమం (జాగరణ), 12 గంటలకు లింగోద్భవ కాలం, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదేవిధంగా గురువారం ఉదయం 9 గంటల నుంచి నానాఫల రసాభిషేకం, సాయంత్రం 7 గంటలకు శివపార్వతుల ఊయల సేవ కార్యక్రమాలు ఉంటాయని శ్రీనివాసరాజు వివరించారు.

**రాంగోపాల్‌పేట్:** సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని మహకాళి సహిత వీరభద్ర స్వామికి, అంజలి థియేటర్ ప్రాంతంలోని శివాలయం, కళాసీగూడలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం, రెజిమెంటల్‌బజార్‌లోని కాశీవిశ్వనాథ స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

**అమీర్‌పేట:** శివరాత్రి సందర్భంగా బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ఎస్ఆర్‌నగర్ గురుమూర్తినగర్‌లోని వినాయ ఆలయంలో జరిగిన అభిషేక పూజల్లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.


శివాలయంలో పూజలు చేస్తున్న అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్


లాలాపేటలోని శ్రీ శివాంజనేయ దేవస్థానంలో..


కీసరగుట్టలో బీజేపీ నాయకుల ప్రత్యేక పూజలు


నేపాల్ శివాలయంలో ఏసీపీ వెంకటరమణ, ఎస్‌హెచ్‌ఓ వీరశేఖర్ తదితరులు

## అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ పంపిన ఎమ్మెల్యే


అజ్మీర్‌దర్గాకు చాదర్‌ను సమర్పిస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

**సనత్‌నగర్:** సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ పంపారు. బుధవారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని తన కార్యాలయం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బన్సీలాల్‌పేటలోని ముస్లిం బస్తీకి చెందిన షేక్ ముక్రం ఖదీర్, ఎక్రం ఖదీర్, ఇమ్రాన్ ఖదీర్‌లు ఈ నెల 28వ తేదీన అజ్మీర్ దర్గాలో చాదర్‌ను సమర్పిస్తారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మీపతి, నాగభూషణం, ముస్లిం బస్తీవాసులు ఫహీం, అబ్బాస్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## 1న మాదిగ అమరవీరుల సంస్మరణ సభ


మాట్లాడుతున్న గోవిందు నరేష్ మాదిగ

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఓయూలో మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవిందు నరేష్ తెలిపారు. బుధవారం (ఎంఎస్ఎఫ్) నాయకుల సమావేశం జరిగింది. కార్యక్రమానికి ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ అధ్యక్షత వహించగా గోవిందు నరేష్ ముఖ్యఅతిథిగా హాజరై పలు అంశాలపై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణలో రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా జరగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, అధికార ప్రతినిధి బోర్ర భిక్షపతిమాదిగ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొటీన్ దినోత్సవం


ప్రొటీన్ దినోత్సవంలో పాల్గొన్న పౌల్ట్రీ ఇండియా ప్రతినిధులు

**బంజారాహిల్స్:** మన శరీర ఎదుగుదలలో, ఆరోగ్యం విషయంలో ప్రొటీన్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రొటీన్ అనేది శరీర నిర్మాణానికి, ఎదుగుదలకు ఎంతో దోహదం చేస్తుందని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షులు ఉదయ్ సింగ్ బయాస్ అన్నారు. బుధవారం ప్రపంచ ప్రొటీన్ దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని సంస్థ కార్యాలయంలో పౌల్ట్రీ ఇండియా, ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్(ఐపీఈఎంఎ) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ దేశంలో 73 శాంతి మంది ప్రొటీన్ లోపంతో బాధపడుతున్నారని జనాభాలో 17 శాతం మంది తక్కువ బరువు, వాటి వల్ల కలిగే సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గుడ్డులో అత్యంత విశేషమైన పోషకాలు లభ్యమవుతాయని అందువల్ల ప్రతి ఒక్కరు రోజు ఒక గుడ్డు తప్పనిసరిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

## కనుల పండువగా ధ్వజారోహణ


ఆలయంలో ధ్వజారోహణ మహోత్సవ దృశ్యాలు

**ఫిలింనగర్:** జూబ్లీహిల్స్ టీటీడీ శ్రీ వారి అయిదవ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలి రోజు బుధవారం ధ్వజారోహణ మహోత్సవాన్ని తిరుమల నుంచి విచ్చేసిన అర్చకులు వైభవంగా నిర్వహించారు. సకల దేవతలకు స్వామివారి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రమే గరుడ పటమని అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా గరుడపటాన్ని ఆలయ వీధుల్లో మేళతాళాల మధ్య ఊరేగించి ధ్వజస్తంభానికి ఎగురవేశారు. గరుడపటం ఎగురవేయడంతో ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనట్లేనని అర్చకులు తెలిపారు. సాయంత్రం స్వామివారి పెద్ద శేష శాహన సేవ వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



## కూరగాయల ధరలు..

**సనత్‌నగర్:** ఎర్రగడ్డ రైతుబజార్‌లో (కిలో.. రూపాయల్లో.. ) టమాటా.13, నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 19, బెండకాయ 40, పచ్చిమిర్చి 40, బజ్జీమిర్చి 15, క్యాప్సికమ్ 35, పచ్చకాకర 35, పందిరి బీర 40, క్యాబేజీ 8, క్యారెట్ 18, దొండ 45, గుండుబీన్స్ 35, గింజ చిక్కుడు 50, గోకరకాయ 35, కీర 18, దోసకాయ 28, బీట్‌రూట్ 18, ఉల్లిగడ్డ 32, ఆలుగడ్డ 21, చామగడ్డ 43, మొరంగడ్డ 55, కందగడ్డ 65, సొరకాయ 9, పొట్లకాయ 15, అరటికాయ 9, మునగకాయ 4–5, ముల్లంగి 5–6. ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.


కీసరలో దర్శనం కోసం క్యూలో భక్తులు

# కీసరగుట్ట కిటకిట

**కీసర:** కీసరగుట్ట శివనామస్మరణతో మార్మోగింది. మహాశివరాత్రి పర్వదినం రోజున శివుడిని దర్శించుకుంటే అంతా మంచి జరుగుతందన్న నమ్మకంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీరామలింగేశ్వరుడిని దర్శించుకున్నారు. అనంతరం ఐదంతస్తుల రాజగోపురానికి ఎదురుగా ఉన్న శివలింగాలకు పసుపు, కుంకుమ, పాలు, నూనె, నెయ్యితో అభిషేకాలు నిర్వహించారు. మరోవైపు బ్రహోత్సవాల్లో భాగంగా ఆలయంలో వేద పండితులు స్వామివారికి నందివాహన సేవను వైభవంగా నిర్వహించారు. రాత్రి 12 గంటలకు (లింగోద్భవకాలంలో) శ్రీరామలింగేశ్వర స్వామికి సంతతధారాభిషేకం పూజను నిర్వహించారు. సాయంత్రం వరకు దాదాపు లక్షకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, రాచకొండ సీపీ సుధీర్‌బాబు, జిల్లా ఉన్నతాధికారులు, డీసీపీ పద్మజా, ఏసీపీ నరేందర్‌గౌడ్, అధికారులు దర్శనం త్వరగా అయ్యేలా చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపీ సంతోష్‌కుమార్, రాజ్యసభ సభ్యుడు, డాక్టక్ కె.లక్ష్మణ్, ఎంపీ ఈటల రాజేందర్, దేవాదాయ శాఖ కమిషనర్ సుబ్రహ్మణ్యం, పలువురు జడ్జిలు, ఉన్నతాధికారులు స్వామివారిని దర్శించుకున్నారు.


కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరుడి అభిషేక పూజల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంపీ సంతోష్‌కుమార్


గర్భాలయంలో శ్రీరామలింగేశ్వరస్వామివారు


ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రత్యేక పూజలు

